క్లుప్తంగా

వైభవంగా రథోత్సవం



రథంపై దర్శనమిస్తున్న స్వామి, అమ్మవారు

నింద్ర: మండలంలోని అత్తూరు గ్రామంలో జరుగుతున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఉత్సవాల్లో భాగంగా గురువారం ధర్మ రాజుల రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామి, అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. సా యంత్రం స్వామి, అమ్మవారిని, అలాగే రథో త్సవాన్ని వివిధ రకాల పుష్పాలతో అలంకరిం చి పురవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, యవకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారులు

నింద్ర: మండలంలోని ఎంఎస్‌వీఎంపురం, ఐఆర్‌కండ్రిగ గ్రామాల్లో గురువారం పుత్తూరు ఉషాదయ వాకర్స్ అసోసియేషన్ వారిచే ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామం లోని ప్రజలకు ఈసీజీ, బీపీ, షుగర్ వంటి పరీ క్షలు పాటు చెవి, ముక్కుకు సంబంధించిన పరీ క్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో కోనేటి రవిరాజు, ఎంపీపీ దీప, ముద్దుకృష్ణమరాజు, చెంగమ్మ, డాక్టర్ బాబు, చాందిని తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించండి

కార్వేటినగరం: విధి నిర్వహణలో ఉపాధ్యా యులు సమయపాలన తప్పనిసరిగా పాటిం చాలని ఎంఈఓ ఎం.విజయకుమార్ అన్నారు. గురువారం ఆర్కేఎస్సార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల పరిధిలోని హెచ్ ఎంలతో సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి స్కూల్‌లో విద్యా ర్థుల సంఖ్యను పెంచాలన్నారు. విధి నిర్వహ ణలో సమయపాలన పాటిస్తూ ప్రార్థనా సమ యానికి టీచర్లు తప్పక హాజరు కావాలని, స్కూల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఉపాధ్యాయులు సిలబస్ పూర్తి చేయాలన్నారు. అనంతరం ఎంఈఓ-2 మనోజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి తెలుగు, ఆంగ్లంలో చదవడం, రాయడం వచ్చి ఉండాలన్నారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యతగా అందించాలని నిర్వాహ కులకు సూచించారు.

ఫ్యామిలీ డాక్టర్‌ను సద్వినియోగం చేసుకోండి



వైద్యసేవలను పరిశీలిస్తున్న నోడల్ అధికారులు

నగరి : ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్ర మాన్ని సద్వినియోగం చేసుకోవాలని నోడల్ అధికారులు డాక్టర్ కేవీ ఆదినటేష్, డాక్టర్ షేక్ యాస్మిన్ అన్నారు. గురువారం మండలంలోని బుగ్గ అగ్రహారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరి ధిలోని దామరపాకం సచివాలయంలో నిర్వ హించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని వారు తనిఖీ చేశారు. ప్రజలకు అందించే వైద్యసే వలు, గృహ సందర్శనలపై ఆరాతీశారు. వైద్య సేవల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు సుబ్రమ ణ్యం, జనార్దన్, ఆశావర్కర్లు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

సాయిబాబాకు పాలాభిషేకం



సాయినాథుడికి పాలాభిషేకం నిర్వహిస్తున్న భక్తులు

కార్వేటినగరం: మండలకేంద్రంలోని బాలాజీ కాలనీలో వెలసిన సాయిబాబా ఆలయంలో మహాపాలాభిషేకం కార్యక్రమాన్ని గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా స్వామివారిని వేకువజామున సుప్ర భాత సేవతో మేల్కొలిపి శుద్ధి, అర్చన వంటి నిత్య కైంకర్యాలను చేపట్టారు. అలాగే భక్తులు తమ స్వహస్తాలతో సాయిబాబాకు మహాపా లాభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని పట్టువస్త్ర, సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. అనం తరం కాగడహారతి ఇచ్చారు. మహా పాలా భిషేకాన్ని పురస్కరించుకుని ఆలయ ఆవర ణలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ రవికుమార్ రాజు సాయిబాబాను దర్శించుకుని తన స్వహస్తా లతో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌ను ఆలయ అధ్యక్షుడు బాలాజీ శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్ర మంలో ఆలయ కమిటీ సభ్యులు చిరంజీవి రెడ్డి, రాజశేఖర్, భక్తులు పాల్గొన్నారు.

అజరామరం.. అల్లూరి పోరాటం

- విజయపురంలో అల్లూరి సీతారామరాజు విగ్రహం ఏర్పాటు
- ఇది చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమం
- నెరవేరిన విజయపురం వాసుల కల
- సొంత ఖర్చులతో విగ్రహం ఏర్పాటు చేసిన మంత్రి ఆర్‌కే రోజా



విగ్రహ ప్రారంభోత్సవానికి హాజరైన జనం



విజయపురంలో మంత్రి రోజా ఏర్పాటు చేయించిన అల్లూరి సీతారామరాజు విగ్రహం

విజయపురం (నగరి): మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహం జిల్లాలోనే ప్రప్రథమంగా విజయపురం మండలం కేంద్రంలో ఏర్పాటుచే యడం మండలానికి కీర్తికిరీటంగా మారింది. విగ్రహా విష్కరణ సందర్భంగా భారీగా హాజరైన ప్రజ లు, నృత్యాలు, నాట్యాలు, వేషధారణలు అంటూ విగ్రహా విష్కరణను ఒక పండగలా నిర్వహించారు. విగ్రహా విష్కరణ వారికి ఎంతటి ప్రాధాన్యత ఇచ్చిందో కళ్లకు కట్టినట్లు చూపింది. క్షత్రియ కులస్తులు మండలంలో అధికసంఖ్యలో ఉన్నారు. వారి ఆరా .ధ్య దైవంగా భావించే అల్లూరి సీతారామరాజు విగ్ర హాన్ని రూ.20 లక్షల వ్యయంతో మంత్రి ఆర్‌కే రోజా ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నా రు. స్వాతంత్ర్య సమర యోధుడైన అల్లూరి విగ్రహ స్థాపన చరిత్రలో నిలిచిపోయే ఘటన అంటూ అభివర్ణించారు. మం డల ప్రజల కోరికను మన్నించి ప్రత్యేక చొరవ చూపి అల్లూరి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన మంత్రి ఆర్‌కే రోజా చరిత్రలో నిలిచిపోతారంటూ కొనియాడారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి, మంత్రి రోజమ్మకు తాము జీవితాంతం రుణపడి ఉంటామని వారి మనోభావా లను ఇలా వ్యక్తం చేస్తున్నారు.

ఇది నా అదృష్టం..



అల్లూరి సీతారామరాజు విగ్రహం ఏర్పాటు చేయడం నా అదృ ష్టం. అల్లూరి సీతారామరాజు తెలుగువాడి పౌరుషానికి నిలువెత్తు నిదర్శనం. నగరి నియోజకవర్గం విజయపురంలో ఆయన విగ్ర హాన్ని ఆవిష్కరించుకోవడం చాలా ఆనందాన్ని ఇస్తుంది. ఇది మండల ప్రజల చిరకాల కోరిక. అల్లూరి కీర్తి పలువురికి స్ఫూర్తిగా ఉండాలన్న తలంపుతోనే విగ్రహ స్థాపన చేయడం జరిగింది. 27 ఏళ్ల మాత్రమే బతికి 27 తరాలు ఆయన గురించి చెప్పుకునేలా పేరుగడించడం సాధార ణమైన విషయం కాదు. ఒక్క అల్లూరిని బంధించడానికి ఆ రోజుల్లో రూ.40 లక్షలు బ్రిటీష్ ప్రభుత్వం ఖర్చు చేసిందంటే ఆయన ఎంతటి శక్తిమంతుడో అర్థం అవుతోంది.

\- ఆర్‌కే రోజా, పర్యాటకశాఖ మంత్రి

క్షత్రియ వర్గానికి గుర్తింపు అల్లూరి..



క్షత్రియ సామాజిక వర్గానికి గుర్తింపు, కీర్తి, స్ఫూర్తి అల్లూరి సీతారామరాజు. అలాంటి మహోన్నత వ్యక్తి విగ్రహం విజ యపురంలో ఏర్పాటు చేయాలన్నది మా ఆశయం. ఇది మా సామాజికవర్గానికి దక్కిన గౌరవం. దశాబ్దాల నాటి మా ఆకాంక్ష నెరవేరింది. మా ఆశయ సాధన ముఖ్యమంత్రి ఆశీ స్సులు, మంత్రి ఆర్‌కే రోజా సహకారంతోనే జరిగింది. ఇది జీవితాంతం గుర్తుంచుకుంటాం. - శివరాజు, విజయపురం

విగ్రహ స్థాపన మహత్తర కార్యక్రమం..



అల్లూరి విగ్రహ స్థాపన ఓ మహత్తర కార్యక్రమం. విభజన తరువాత ఏర్పడిన చిత్తూరు జిల్లాలో విజ యపురం మండలంలోనే స్వాత్రంత్య సమర యోధుడు, తెల్లదొరలకు వెన్నుచూపని విప్లవకారుడైన అల్లూరి సీతారామరాజు విగ్రహం స్థాపించబడింది. ఇది నిజంగా విజయపురం మండలవాసులకు గర్వకా రణం. ఇది మంత్రి రోజమ్మ చలువే. - నారపరాజు, పాతర్కాడు

ఆశయాలకు జీవం పోశారు



దేశం కోసం, బానిసత్వపు సం కెళ్లు తెంచడం కోసం తెల్లదొర లను ఎదురొడ్డి ప్రాణాలు విడిచిన అల్లూరి సీతా రామరాజు ఆశయాలను ముఖ్యమంత్రి జగనన్న తన సంక్షేమ పథకాల ద్వారా నెరవేరుస్తున్నారు. అలాగే మా చిరకాల ఆకాంక్ష అయిన అల్లూరి విగ్రహ స్థాపన మంత్రి ఆర్కేరోజా సాయంతో నెరవేరిం ది. ఎప్పటికీ మంత్రి రోజా వెంటే మా ప్రయాణం

\- ప్రతాప్ రాజు, వరదరాజులు క్రండిగ

ఇది చెరిగిపోని అధ్యాయం



అల్లూరి విగ్రహ స్థాపన విజయపురం చరిత్రలో చెరిగిపోని అధ్యాయం. మండలంలో క్షత్రీయులు అధికంగా ఉన్నారు. వారందరికీ ఆరాధ్య దైవం అల్లూరి సీతారామరాజు. ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలన్నది వారి చిరకాల ఆకాంక్ష. మంత్రి ఆర్కేరోజా ద్వారా ఆ కల నెరవేరింది. ఆమె సహృ దయానికి ధన్యవాదాలు.

\- భాస్కర్ రాజు, సర్పంచ్, జంబాడ

ఈ ఘనత మంత్రి రోజమ్మదే..



మండల వాసులు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని స్థాపించాలంటూ ఎన్నో దశాబ్దాలుగా అనుకుంటు న్నాం. ఈ అంశాన్ని ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. ఒకసారి మంత్రి రోజమ్మ దృష్టికి ఈ అంశాన్ని తీసుకె ళ్లాం. ఆమె మా ఆకాంక్షకు విలువనిచ్చారు. రూ.20 లక్షలు వెచ్చించి జీవం ఉట్టిపడేలా అల్లూరి సీతారా మరాజు విగ్రహాన్ని నెలకొల్పారు. - శేఖర్ రాజు, కోసలనగరం.

నేడు మంత్రి రోజా పర్యటన

నగరి : నియోజకవర్గంలో శుక్రవారం నిర్వహించే పలు జగనన్న సురక్ష కార్యక్రమాల్లో మంత్రి ఆర్‌కే రోజా గురువారం పాల్గొననున్నారు. ఉదయం 9.30 గంటలకు నగరి మున్సిపాలిటీ కీళపట్టు సచివాలయం వద్ద, అనంతరం పుత్తూరు మున్సిపాలిటీ ఎన్జీఓస్ కాలనీ సచివాలయంలో, మధ్యాహ్నం 3 గంటలకు విజయపురం మండలం ఇల్లత్తూరు సచివాలయంలో నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొంటారు.

నేడు మండల మీట్

పెనుమూరు (చిత్తూరు అగ్రికల్చర్): పెనుమూరు మం డల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నీలకంఠేశ్వర్ తెలిపారు. ఈ సమావేశం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ భవనంలో ఉదయం 1.30 గంటలకు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చిం చనున్నట్లు ఆయన తెలియజేశారు. సమావేశానికి జెడ్పీ టీసీ, మండల ప్రాదేశిక సభ్యులు, సర్పంచ్‌లు, ప్రజాప్ర తినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. మండలస్థాయి అన్నిశాఖల అధికారులు పలు అభివృద్ధి పనులకు సం బంధించిన వివరాలతో తప్పక హాజరు కావాలన్నారు.

లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా మోహన్



నగరి : లయన్స్‌క్లబ్ అధ్యక్షు డిగా నగరి పట్టణానికి చెందిన ఎ.మోహన్ నియమితుల య్యారు. గురువారం పట్టణం లో నిర్వహించిన లయన్స్ క్లబ్ సమావేశంలో మెంబర్‌షిప్ చైర్‌పర్సన్ ప్రభాకర్ రాజు నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ మేరకు ఎ.మోహన్ అధ్యక్షుడిగా, కేఎస్ పొన్నురంగం కార్యదర్శిగా, జయరామరాజు, డాక్టర్ మంజుల, జీవన్ ఉపాధ్యక్షులుగా, టి.శక్తివేల్ ట్రెజరర్‌గా, ఎల్‌సీఐఎఫ్ కోఆర్డినేటర్‌గా ఎస్ఎస్ బాలసుబ్రమణ్యం, సర్వీస్ యాక్టివిటీ చైర్‌పర్సన్‌గా ఎంవి.రవిబాబు నియమితులయ్యారు.

శుభకార్యాల నిర్వహణకు అనుమతి

కార్వేటినగరం: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనం లో ఉన్న స్థానిక రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో తిరుమల తరహా లో పలు శుభకార్యాల నిర్వహణకు అనుమతిస్తున్నట్లు టీటీడీ ఏఈఓ పార్థసారథి అన్నారు. గురువారం ఆల యంలో భక్తుల సౌకర్యార్థం నూతనంగా అమలు చేసిన విధి విధానాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఏఈఓ మాట్లాడుతూ ఆలయంలో నిశ్చితార్థాలు, పెళ్లిళ్లు, అన్నప్రసాన్న వంటి పలు శుభకార్యాలు నిర్వహించుకోవచ్చని, విందులు మాత్రం ఆలయంలో నిర్వహించడానికి అనుమతి లేదన్నారు. సూపరింటెం డెంట్ రమేష్‌బాబు, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు

- టీడీపీ తప్పుడు ఆరోపణలు
- డిప్యూటీ సీఎం నారాయణస్వామి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

గంగాంధర నెల్లూరు(కార్వేటినగరం): కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు అర్హతే ప్రామాణికంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అం దిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి గడపలో సంక్షేమ కాంతులు వెల్లివిరుస్తున్నాయని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. గురువారం మండలం లోని బాలగంగానపల్లి సచివాలయ పరిధిలోని బాలగంగానపల్లి, నాగురుపల్లి, మేనాటంపల్లి, అర వచేనుపల్లి గ్రామాల్లో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం నారాయణస్వామికి గ్రామస్తులు ఘనస్వా గతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లిన ఆయన నాలుగేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కృషి చేస్తోంద న్నారు. ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మంచిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు, ఎల్లోమీడియా తప్పుడు ఆరో పణలు చేస్తున్నాయని విమర్శించారు. బాలగంగా నపల్లికి చెందిన టీడీపీ మాజీ సర్పంచ్ దేవరాజు గతంలో చెరువులు, వాగులు, గుట్టలను కబ్జా చేశాడ ని, నేడు ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు కేటా యించిన శ్మశాన భూమిని కూడా వదలకుండా కబ్జా చేసి వాటిపై కోర్టులో స్టే తీసుకురావడం వారికే చెల్లిందన్నారు. అలాగే ప్రభుత్వ భూమిని చదును చేసి కమర్షియల్ కాంప్లెక్స్ నిర్వహిస్తుంటే ప్రభుత్వ అధికారులు ఏం చేస్తున్నారని డిప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి ప్ర భుత్వ, శ్మశాన భూములను కబ్జా చేసిన వారిని గు ర్తించి, ఆ పట్టాలను రద్దు చేయాలన్నారు. అనంత రం ఆయన బాలగంగనపల్లి రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే గ్రామాల్లో సీసీ రోడ్లు, ము రుగునీటి కాలువ, మంచినీటి సమస్యను వెంటనే ప రిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. సర్పంచ్ శేఖర్, ఎంపీపీ అనిత, వైస్ హరిబాబు, ఏఎంసీ చైర్మన్ చిన్నబ్బరెడ్డి, వేమన, సురేంద్రరెడ్డి, గోవిం దయ్య, కృష్ణయ్య, గోవిందరెడ్డి, వెంకటేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రగతి, తహసీల్దార్ ఇన్బనాథం, ఎం పీడీఓ శ్రీదేవి, విద్యుత్ ఏడీ జ్ఞానశేఖర్ పాల్గొన్నారు.

అమృత్ సరోవర్‌తో భూగర్భ జలాల పెంపు



కూలీలతో మాట్లాడుతున్న పీడీ గంగాభవానీ

పాలసముద్రం : ఉపాధిహామీ పథకంలో అమలు చేస్తున్న అమృత్ సరోవర్‌లో భాగంగా చెరువుల్లో పూడికతీత చేపట్టడం వల్ల భవిష్యత్ తరాలకు నీటి సంరక్షణతో పాటు భూగర్భ జలాల పెరుగు తాయని ఉపాధిహామీ పథక సంచాలకులు గంగా భవానీ తెలిపారు. బుధవారం శ్రీకావేరిరాజుపురం, బాలకృష్ణాపురం పంచాయతీల్లో జరుగుతున్న ఉపా ధిహామీ పనులకు ఆమె క్షేత్రస్థాయిల్లో పరిశీలిం చారు. ఉపాధిహామీ కూలీలతో ఆమె మాట్లాడుతూ పనులు నాణ్యతగా చేయాలని సూచించారు. మస్ట ర్లలో కొట్టివేతలు లేకుండా హాజరు వేయాలని హెచ్చరించారు. ఉపాధిహామీ పథకంలో అవకత వకలు జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీఓ అనుషా, ఎంపీడీఓ ప్రేమ్ రాజ్‌కుమార్, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్షలో పోలీస్ సేవలు



సీఐ లక్ష్మీనారాయణ

పుత్తూరు రూరల్: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో పోలీసు సేవలను సైతం ప్రజలు వినియోగించుకో వాలని సీఐ లక్ష్మీనారాయణ కోరారు. గురువారం సీఐ మీడియాతో మాట్లాడుతూ ఈనెల 1 నుంచి ప్రారంభమైన జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమా లకు పోలీసు అధికారులు, సిబ్బంది, మహిళా పోలీ సులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ సందర్భం గా నేర సమస్యలు ఉన్న వారు అర్జీల రూపంలో పోలీసులకు తెలియజే యలని కోరారు. వాటిపై నిర్దిష్ట సమయంలో తగిన చర్యలు తీసుకుని పరిష్కరిస్తామని తెలి పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వీనులవిందుగా పుష్పయాగం



శ్రీవారికి పుష్పాభిషేకం నిర్వహిస్తున్న వేదపండితులు



పెద్దశేష వాహనంపై విహరిస్తున్న శ్రీవారు

పుత్తూరు రూరల్: అప్పలాయగుంటలో వెలసిన శ్రీప్ర సన్న వేంకటేశ్వరస్వామి వారికి పుష్పయాగం వైభవం గా జరిగింది. గురవారం వేకువజామునే సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపిన అర్చకులు నిత్యకై ంకర్యాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వేద పండితులు 11 రకాల పుష్పాలతో పుష్పయాగాన్ని వైభవంగా నిర్వహించగా, పెద్దసంఖ్యలో భక్తులు వీక్షించారు. సాయంత్రం 6 గం టలకు ఉభయదేవేరీల సమేత శ్రీవారు పెద్దశేష వాహ నంపై ఆశీనులు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివా సుడు మాడవీధుల్లో భక్తులను కటాక్షించారు. బెంగ ళూరుకు చెందిన మాధవరాజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ ఈఓ గోవిందరాజన్, సూప రింటెండెంట్ శ్రీవాణి, ఆలయాధికారి శివకుమార్, ఆలయ ప్రధాన అర్చకులు సూర్యకుమారాచార్యులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

ఘనంగా నాగదేవతకు మహాకుంభాభిషేకం



యాగశాలలో కలశాలకు పూజలు చేస్తున్న వేదపండితులు

పాలసముద్రం : మండలంలోని రాచపాళెం గ్రామం లో వెలసిన నాగదేవతకు బుధవారం మహాకుంభా భిషేకం వైభవంగా జరిగింది. ఈ మహాకుంభాభిషే కానికి ఉభయదారులు విశ్రాంత హెచ్ఎం స్వామిరాజు పూజాసామగ్రిని మంగళవాయిద్యా లతో గ్రామాల్లో ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవా రికి సమర్పించారు. వేదపండితులు తొమ్మిది కలశా లను యాగశాలలో ఉంచి నవగ్రహ హోమం, శాం తి హోమం జరిపించారు. అనంతరం 10.30 గంట లకు కలశాలలోని నీటితో మహాకుంభాభిషేకం చేశారు. నాగదేవత ఆలయానికి సమీపంలో ఉన్న రాగి, వేప చెట్లకు అశ్వర్థ నారాణయస్వామి వారి వివాహ మహోత్సవం కనుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు మండల పరి ధిలోని భక్తులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో రావడంతో ఆలయ ఆవ రణలు కిటకిటలాడాయి.

జగనన్న సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష

- రూ.89 కోట్లతో ఆడుదాం ఆంధ్ర
- నగరి నంబాకం సచివాలయ పరిధిలో రూ.30 కోట్లతో అభివృద్ధి
- పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా



సర్టిఫికెట్లు అందిస్తున్న మంత్రి ఆర్‌కే రోజా

పుత్తూరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న సురక్ష పథకం ప్రజల పాలిట శ్రీరామరక్షగా నిలుస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన, క్రీడా శాఖా మంత్రి ఆర్‌కే రోజా అభివర్ణించారు. గురువారం పుత్తూరు మున్సి పాలిటీ 27వ వార్డు రాచపాళెం సచివాలయ పరి ధిలో, రూరల్ మండలం తడుకు సచివాలయ పరి ధిలో నిర్వహించిన జగనన్న సురక్ష క్యాంపు కార్యక్ర మాల్లో మంత్రి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ప్రతి సంక్షేమ పథకాన్ని మీ ఇంటి ముంగిటకే తీసు కొస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదిం చాలని కోరారు. అలాగే పిల్లలు ఆరోగ్యవంత జీవన శైలితో ముందుకు వెళ్లాలన్న ఆలోచనతో రూ.89 కోట్లతో గాంధీ జయంతి రోజున ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. ఇం త అభివృద్ధి చేస్తున్నా, కొంతమంది తప్పుడు ఆరో పణలు చేస్తున్నారని అన్నారు. అనంతరం సురక్ష లబ్ధిదారులకు పలు రకాల ధ్రువీకరణ పత్రాలను, ఓటీఎస్ ఆస్తి హక్కు పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీఎస్‌పీ డీసీఎల్ ఎస్సీ కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ కెఎల్ఎన్‌రెడ్డి, స్థానిక నాయ కులు డాక్టర్ ఎస్.కృష్ణమరాజు, మున్సిపల్ చైర్మన్ హరి, వైస్ చైర్మన్లు శంకర్, జయప్రకాష్, ఎంఎల్‌ఓ దిలిప్‌మొదలి, కన్వీనర్ ఏకాంబరం, మైనారిటీ ఫైనాన్స్ డైరెక్టర్ మాహీన్, వలంటీర్లు, గృహసార థులు, కౌన్సిలర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

వడమాలపేటలో: వడమాలపేట మండలం టి.సి.అ గ్రహారం సచివాలయ పరిధిలో జరిగిన జగనన్న సురక్ష క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆర్కే రోజా పాల్గొని ప్రసంగించారు. లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మి, స్పెషల్ ఆఫీసర్ గీత, సచివాలయ కనీ ్వనర్ సురేష్‌రాజు, పార్టీ కన్వీనర్ సుబ్రమణ్యంరెడ్డి, సర్పంచ్ ధర్మయ్య పాల్గొన్నారు.

నగరిలో..

నగరి : ప్రభుత్వ పాలన ప్రజల వద్దకే వచ్చింది..స మస్యలు గుమ్మం వద్దే పరిష్కారం అవుతున్నాయి.. నిత్యం ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజల మధ్యే ఉంటున్నారు.. ఇది ముఖ్యమంత్రి జగన్‌మో హన్ రెడ్డి సుపరిపాలను సాక్ష్యం అని రాష్ట్ర పర్యా టక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. మండలంలోని నం బాకం సచివాలయం వద్ద నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. 231 మం దికి ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు, 232 మందికి ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ముగ్గురికి ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్లు, 20 మందికి ఆధార్ కార్డు అప్‌డేషన్, ఇద్దరికి మ్యుటేషన్ టైటిల్‌డీడ్, పాసుపుస్తకాలను ఆమె అందించారు. ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీ కన్నియప్ప, తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీఓ లీలామాధవి, ప్రత్యేక అధికారి వెటర్నరీ ఏడీ వాసు, పీఏసీఎస్ చైర్మన్ తిరుమలరెడ్డి, ఎంపీటీసీ గుణ శేఖర్ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ హరి, కోఆప్షన్ సభ్యులు నాయకులు, సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నింద్రలో..

నింద్ర: ప్రభుత్వం చేపడుతున్న జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజలు సమస్యలను పరిష్కరిం చుకోవాలని ఎంపీపీ దీప అన్నారు. గురువారం మండలంలోని అత్తూరు సచివాలయ పరిధిలో జరి గిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆమె పలువురు లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

పాలసముద్రంలో..

పాలసముద్రం : మండలకేంద్రంలోని శ్రీకావేరిరాజు పురం గ్రామ సచివాలయ ఆవరణలో గురువారం వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, సర్పంచ్ గాలి మహేష్, భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్య క్రమం జరిగింది. కార్యక్రమ ప్రత్యేక అధికారి మహ బూబ్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను సత్వరం అందించడానికే ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. అనంతరం గ్రామంలో 392 మందికి వివిధ రకాల ధ్రువపత్రాలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగ న్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



అత్తూరులో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ దీప



జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరైన ప్రజలు